Namasthe Telangana Dt 14/05/14

# ఊపందుకున్న మెట్రో స్టేషన్ పనులు

## ఆధునిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం



మెట్టుగూడలో కొనసాగుతున్న మెట్రో స్టేషన్ నిర్మాణ పనులు

మెట్టుగూడ,మే13(టీ మీడియా): మెట్రోరైలు మొట్టమొదట నాగోల్ - మెట్టుగూడ మార్గంలో నడవనున్న నేపథ్యంలో మెట్టుగూడలో మెట్రో స్టేషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 10 పిల్లర్ల విస్తీర్ణంలో పనులు చేస్తున్నారు. ఇప్పటికే ట్రాక్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. దీంతో పాటు స్టేషన్‌లో టికెట్, వ్యాపార, ప్రయాణికుల కోసం వెయిటింగ్ కోసం కింది అంతస్తులో నిర్మాణాలు జరుగుతున్నాయి. స్టేషన్‌లో సెగ్మెంట్‌లు, వింగ్స్‌ల నిర్మాణపు పనులు ఊపందుకున్నాయి. మెట్టుగూడకు నూతన శోభ సంతరించుకుంది. సిగ్నల్ నుంచి అలుగడ్డ బావి మార్గంలో అర్ధ చంద్రాకారంలో మెట్రో లైన్ చూపరులను ఆకట్టుకుంటుంది. చౌరస్తాలో రెడ్ సిగ్నల్ పడినపుడు వాహనదారులు స్టేషన్ పనులను ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. మల్కాజ్‌గిరి, ఇసీఐఎల్ నుంచి ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో వెళ్లే ప్రయాణికులకు ఈ స్టేషన్ ప్రధాన కేంద్రంగా మారనుంది. మెట్రో నిర్మాణ సంస్థ భద్రతకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా హెల్మెంట్, సేఫ్టి హుక్, షూస్,రేడియం జాకెట్ ధరించి పనిలో నిమగ్నమవుతున్నారు. దీంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. సింటెక్స్‌ల్లో మంచినీరు చల్లగా ఉండటానికి సంచులతో చుట్టి నీటితో తడుపుతున్నారు. అదేవిధంగా ప్రమాదాల జరిగితే వెంటనే హాస్పిటల్ తరలించేందుకు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. పనులు జరుగుతున్న క్రమంలో ఏదైనా వస్తువులు పొరపాటున క్రింద పడ కుండా వలను ఏర్పాటు చేశారు.